క్లుప్తంగా

'ధరణి' కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గం

పరకాల: ధరణి పోర్టల్ టెక్నికల్ స్టాఫ్ నూతన కమిటీని జిల్లా కోఆర్డినేటర్ ఎస్.సంతోష్‌కుమార్ పర్యవేక్షణలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఎస్.సాగరిక, ప్రధాన కార్యదర్శిగా బి.శివ, సహాయ కార్యదర్శిగా బి.శంకర్, కోశాధికారిగా జే.రాకేశ్, సభ్యులుగా డి.వేణు, ఎస్.కృష్ణప్రసాద్‌ను ఎన్నుకున్నారు.

వ్యక్తిపై దాడి..తీవ్రగాయాలు

దామెర: మండలంలోని ఊరుగొండలో ఓ వ్యక్తి.. మరొకరిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన దుర్గనాల తిరుపతి గ్రామంలోని ఆర్చీ వద్ద ఉన్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన రాములు గొడవపడ్డాడు. గొడవ తీవ్రం కావడంతో రాములు కత్తితో తిరుపతిపై దాడి చేశాడు. దీంతో తిరుపతికి తీవ్ర గాయాలుకాగా స్పందించిన స్థానికులు వెంటనే ఆయనను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కానట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

కమలాపూర్ : మండలంలోని భీంపల్లికి చెందిన కుక్కల సునీల్ (18) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న సునీల్ సుమారు నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బాధ భరించలేక ఈనెల 4న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే సునీల్‌ను 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి సీఐ తెలిపారు.

బియ్యం అందజేత



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన గుడెల్లి కొమురమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకుడు, మాజీ హాస్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి గుడెల్లి సదానందం, రవి, మోహన్, భిక్షపతి, వేణు, పోచయ్య, చంద్రయ్య, రాజ్‌కుమార్, సురేశ్, సునీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన ఆహారంతో ఆరోగ్యం



హన్మకొండ: పోషకాలతో పాటు పరిశుభ్రంగా వండిన ఆహార పదార్థాలను తినడం వల్ల ఆరోగ్యంతో పాటు వ్యాధుల బారిన పడకుండా జీవించవచ్చని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా 'ఈట్ హెల్తీ.. బీ హెల్తీ' అన్న నినాదంతో ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసముద్రం ఏకశిల పార్కులో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్ల పక్కన శుచి, శుభ్రత పాటించకుండా తయారుచేసే తినుబండారాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రేరణ సంస్థ అధ్యక్షుడు పెండ్లి ఉపేందర్ రెడ్డి, సాగంటి మంజుల, ఏకశిల వాకర్స్, స్థానికులు పాల్గొన్నారు. మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలతో తయారు చేసిన మిఠాయిలు పిల్లలకు పంచారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

హసన్‌పర్తి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పురస్కరించుకుని ఈనెల 12వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2కే రన్ వాల్‌పోస్టర్‌లను ఎమ్మెల్యే అరూరి రమేష్ కేఎల్ఎన్ గార్డెన్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీన ఉదయం 6 గంటలకు 2కే రన్ ప్రారంభమవుతుందని వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, ఎంపీపీలు కేతపాక సునీత, మధుమతి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, మాజీ సర్పంచ్ రాజేందర్, చుంచు రవి,ఎస్సై దేశిని విజయ్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ.. సస్యశ్యామల రాష్ట్రం



దామెర: సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



శాయంపేట: చెరువు కట్టను పరిశీలిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్

దామెర : తెలంగాణలో పుష్కలంగా సాగు నీరు అందించడంతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతోందని నీటిపారుదల శాఖ ఈఈ సునీత వెల్లడించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ఊరుగొండ రైతువేదికలో సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్లుగా సాగునీటి, ఆయకట్టు అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిపై రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. గతంతో పోలిస్తే ఆయకట్టు పెరిగిందని, తదనుగుణంగా పంటలు బాగా పండుతున్నాయని తెలిపారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టులతో రెండు పంటలకు సరిపడా సాగునీరు అందుతుందని వివరించారు. వ్యవసాయం దండుగ అనుకున్న రైతు నేడు పండుగలా చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ శేశాంజన్‌స్వామి, ఐడీసీ ఈఈ ఎంపీ నాగేశ్వర్‌రావు, గ్రౌండ్ వాటర్ డీడీ శ్రీనివాసరావు, డీఈ ఇర్రిగేషన్ శ్రీనివాస్, తహసీల్దార్ ఎండీ. రియాజుద్దీన్, సంగెం ఎంపీపీ కళావతి, దామెర వైస్ ఎంపీపీ ఎండీ. జాకీర్‌అలీ, సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవా ల సందర్భంగా పరకాల మున్సిపల్, ఇరిగేషన్ శాఖ ల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో 'ఊరూరా చెరువుల పండుగ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల పెద్దచెరువు , సీతారాంపూర్ నల్లా చెరువు వద్ద సాయంత్రం 5గంటలకు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

శాయంపేట : మండల కేంద్రంలోని దేవుని చెరువును మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్ బుధవారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం చెరువులకు పూజలు, కట్టమైసమ్మకు బోనాల సమర్పణ, తదితర కార్యక్రమాలు నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవుని చెరువును పరిశీలించారు. సర్పంచ్ కందగట్ల రవి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్.. ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి కట్టను లెవలింగ్ చేయించారు.

ప్రజలు సంతోషంగా జీవించాలి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

ధర్మసాగర్ : పెద్దమ్మ తల్లి దయతో ప్రజలు సంతోషంగా జీవించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు.మండలంలోని పెద్దపెండ్యాలలో బుధవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పెద్దపెండ్యాల గ్రామం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయానికి సింగిల్ ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటుకు ఇటీవల తన సీడీఎఫ్ నిధుల నుంచి రూ. 2.55 లక్షలు మంజూరు చేశానన్నారు. మళ్లీ ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ కోరిందని, వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పెద్దపెండ్యాలలో నిర్మిస్తున్న గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గోదల నాగరాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన కడియం శ్రీహరి, గుడి నిర్మాణంలో సహకరించిన మాజీ ఎంపీటీసీ తోట నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేరి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి, కలకోటి సాంబయ్య, బత్తిని రాజ్‌కుమార్, జిట్ట కుమారస్వామి, కుల సంఘాల అధ్యక్షులు బత్తిని రవీందర్, నేరెళ్ల జనార్దన్, పెంజర్ల రాజ్‌కుమార్, పుంద్రు రాజు, పుంద్రు ప్రతాప్‌రెడ్డి, కడియం యువసేన అధ్యక్షుడు మునిగాల రాజు, ఆర్ గంగాధర్‌రెడ్డి, రాజారపు సురేశ్, బొమ్మకల్ల మహేశ్ పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

కమలాపూర్: మండలంలోని రజక కుల వృత్తిదారులు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాల కోసం మీ సేవ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని రజక సంఘం జిల్లా కార్యదర్శి కోడెపాక రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు జతపరిచి మీ సేవ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రజకు కులస్తులకు సబ్సిడీ రుణాలు అందజేస్తున్న సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్: గ్రామాలలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. 'ప్రగతి నివేదన యాత్ర'లో భాగంగా మంగళవారం రాత్రి మండలంలోని నారాయణగిరిలో పల్లె నిద్ర చేశారు. ముందుగా గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునిగెల రాజు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన కలెక్టర్లు



మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్లు





పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేయర్, కమిషనర్

కరీమాబాద్: రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గూడెప్పాడు సమీపంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి కుమార్తె రిసెప్షన్‌కు హాజరైన సందర్భంగా మంత్రికి కలెక్టర్లు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన కమిషనర్

వరంగల్ అర్బన్: మంత్రి కేటీఆర్‌ను గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. మలుగు పర్యటనకు హాజరైన మంత్రికి కమిషనర్ పూలమొక్క అందజేశారు. అలాగే, నగర మేయర్ గుండు సుధారాణి కూడా మంత్రిని కలిసి పూలమొక్క అందించారు.

మహిళలకు ఉచిత శిక్షణ

కాశిబుగ్గ: నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, వొకేషనల్ కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇండియన్ సోషల్ సర్వీస్ అధ్యక్షుడు డాక్టర్ వనం భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 90599 04864, 98494 04864 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రజాగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఎల్కతుర్తి:పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు



దామెరలో..

ఎల్కతుర్తి: కొత్తగూడెంలో ఈ నెల 11న నిర్వహించే ప్రజాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, మండల కార్యదర్శి అదారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం భీమదేవపల్లి మండలం ముల్కనూర్‌లో బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. దేశంలో జరుగుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా సీపీఐ.. లక్షమందితో ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొంగుల రామచంద్రారెడ్డి, మంచాల రమ, తిరుపతి, అదారి రమేశ్, రావుల తిరుపతి, కవ్వంపల్లి కిషన్, సన్నిల రవి, నదునూర్ సదానందం, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దామెర: ప్రజాగర్జనను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఓగ్లాపూర్ సమీపంలోని గుడిసెల కాలనీలో ప్రజాగర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజాగర్జనకు భారీగా తరలిరావాలని కోరారు. నిరుపేదలకు వెంటనే ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టెపాక రవి, నాయకులు అంబి సాంబయ్య, దండు భాస్కర్, రాజేశ్, వేల్పుల అఖిల, ప్రమీళ, సునీత, మంజుల, శివకుమార్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



నడికూడలో అన్నప్రాసన చేస్తున్న అధికారులు



శాయంపేటలో..

నడికూడ: మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లల పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తల గురించి అంగన్‌వాడీ టీచర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు నారగని అనిత, దుప్పటి సంపూర్ణ, కళావతి, వినోద, ఆయాలు నర్సమ్మ, మేరి, సుజాతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బుధవారం అన్న ప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కిశోర బాలికలు, గర్భిణులు, తల్లులు, పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తోందన్నారు.దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆయా సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణంతో అనాథాశ్రమం ఏర్పాటు



మాట్లాడుతున్న పాపారావు, వేదికపై ప్రతినిధులు

హన్మకొండ అర్బన్: భోగవల్లి రాజేశ్వర్‌రావు సేవాగుణం స్ఫూర్తితో అనాథాశ్రమం ఏర్పాటు చేస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ బీవీ.పాపారావు అన్నారు. హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భోగవల్లి రాజేశ్వర్‌రావు ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేయనున్న అనాథాశ్రమం ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాన్ని ఇరువురు ఖరారు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాపారావు, కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈ అనాథాశ్రమం ద్వారా అనాథపిల్లలకు విద్య, వైద్యం, వసతి సౌకర్యం పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, మాజీ ఐఏఎస్ అజయ్‌మిశ్రా, ప్రధాన కార్యదర్శి కె.మదన్ మోహన్‌రావు, ఎంఎంయూ స్టేట్ చైర్మన్ స్వర్ణలత, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపారెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ పాల్గొన్నారు.

రైతులకు లేగదూడల పంపిణీ



లేగ దూడలు పంపిణీ చేస్తున్న అగర్వాల్

ఐనవోలు: మల్లికార్జున గోశాల ఆధ్వర్యంలో రైతులకు 10 లేగదూడలను పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని పెరుమాండ్ల గూడెంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ లేగ దూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అనేక చోట్ల రైతులకు ఉచితంగా లేగదూడలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గోశాలల్లో పశుగ్రాసం, నీరు అందించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోశాల రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వర్‌రావు, సర్పంచ్ పిడుగు రజిత, సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, పాపారావు, దుర్గం రోజా, తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను వెంటనే శిక్షించాలి



అంబేడ్కర్ కూడలిలో కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



అలంకార్ జంక్షన్‌లో..

హన్మకొండ: మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాసు మాధవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్‌చేశారు. సీఐటీయూ హనుమకొండ వెస్ట్ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం కూడలిలో బుధవారం రాస్తారోకో చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే, హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కూడలిలోని కాళోజీ విగ్రహం వద్ద ధర్నా చేశారు.

అలంకార్ జంక్షన్‌లో..

హన్మకొండ చౌరస్తా: బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి దీప కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ హనుమకొండ నార్త్ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అలంకార్ జంక్షన్‌లో బ్రిజ్‌భూషణ్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

పోచమ్మమైదాన్‌లో..

వరంగల్: బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అకినపెల్లి యాదగిరి డిమాండ్ చేశారు. ఈమేరకు సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కమలాపూర్: విద్యార్థుల పేర్లు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు



ఐనవోలు: బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కమలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కమలాపూర్ ఎంపీపీఎస్ టాకీస్ ఏరియా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పవన్‌కుమార్ కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 5వ రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థులతో కలిసి ఇంటింటికీ తిరిగి బడి ఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని వివరించారు. ఇప్పటి వరకు వివిధ తరగతుల్లో 12 మంది విద్యార్థులను చేర్పించినట్లు హెచ్ఎం తెలిపారు.

ఐనవోలు: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఐనవోలు, వెంకటాపూర్, పంథిని, ఉడుతగూడెం హెచ్ఎంలు శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, రాజు, లింగారావు అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల, అంగన్‌వాడీ టీచర్లు 5వ రోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి నూతన విద్యార్థులను నమోదు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు యాంత్రికంగా తయారవుతున్నారని, చిన్న సమస్య వచ్చినా తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమాజంపై అవగాహన, సమస్యలను ఎదుర్కొనేందుకు కావాల్సిన జ్ఞానం అందిస్తూ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కాగా, పంథినిలో 15, ఉడుతగూడెంలో 4గురు విద్యార్థులను నూతనంగా నమోదు చేసినట్లు చెప్పారు.

రేపు 'భారత్ బచావో' సదస్సు



మాట్లాడుతున్న రామబ్రహ్మం

నయీంనగర్: ఈనెల 9న భారత్ బచావో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు భారత్ బచావో చైర్మన్ ఎస్.రామబ్రహ్మం తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్, జేబీ రాజు, జహీర్ అలీఖాన్, రమేష్ పట్నాయక్ హాజరై వివిధ అంశాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కె.వేణుగోపాల్‌రెడ్డి, ఓంబ్రహ్మం, రవీందర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.